యువకుడి ఆత్మహత్య

తానూర్, ఫిబ్రవరి, 27 : మండల కేంద్రానికి చెందిన ఆకుల శ్రీకాంత్ (20) ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్ఐ లోకం సందీప్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం, శ్రీకాంత్ కూలీ పని చేస్తుండేవాడు. కొంత కాలంగా మద్యానికి బానిసై జీవితం విరక్తి చెంది మంగళవారం మధ్యాహ్నం ఇంట్లో ఎవరు లేని సమయంలో సీలింగ్ ఫ్యాన్ కర్రకు చున్నీతో ఉరేసుకున్నాడు. శ్రీకాంత్ తల్లి మన్యాబాయి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

ఉరేసుకొని ఒకరి బలవన్మరణం

బైంసాటౌన్, ఫిబ్రవరి, 27 : మహాగాంలో ఉరేసుకొని ఒకరు ఆత్మహత్య చేసుకున్నారు. రూరల్ ఎస్ఐ శ్రీకాంత్ తెలిపిన వివరాల ప్రకారం, గ్రామానికి చెందిన రౌతు రాజు (28) కొన్ని సంవత్సరాలుగా మద్యానికి బానిసై ఖాళీగా తిరుగతుండేవాడు. జీవితంపై విరక్తి చెంది మంగళవారం ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడికి భార్య, కూతురు ఉన్నారు. కుటుంబీకుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

హద్‌గాంలో ఒకరు..

లోకేశ్వరం, ఫిబ్రవరి 27 : హద్‌గాంకు చెందిన ఇరగదిండ్ల పోశెట్టి (58) ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, పోశెట్టి ఏడు సంవత్సరాలుగా మద్యానికి బానిసై జీవితంపై విరక్తి చెంది మంగళవారం ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ దిగంబర్ పేర్కొన్నారు.

జిరాక్స్ సెంటర్ మూసి ఉంచాలి

దిలావర్‌పూర్ ఫిబ్రవరి 27 : దిలావర్‌పూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం నుంచి ఇంటర్ పరీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంలో దగ్గరలోని జిరాక్స్ సెంటర్లు మూసి ఉంచాలని ఎస్ఐ సుమాంజలి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్ష సమయంలో సెంటర్ వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని చెప్పారు. పరీక్ష సమయంలో జిరాక్స్ సెంటర్ తెరిచిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. దిలావర్‌పూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల పరీక్షా కేంద్రాన్ని తహసీల్దార్ స్వాతి పరిశీలించారు. ఇక్కడ ఆర్ఐ సంతోష్ తదితరులున్నారు.

విగ్రహ ఏర్పాటుకు అనుమతివ్వాలి

దస్తురాబాద్, ఫిబ్రవరి 27 : మండల కేంద్రంలో హనుమాన్ విగ్రహ ఏర్పాటు అనుమతి ఇవ్వాలని కోరుతూ మంగళవారం తహసీల్దార్ సర్ఫరాజ్ నవాజ్‌కు గ్రామ పెద్దలు వినతి పత్రాన్ని అందజేశారు. గతంలో 53 సర్వే నంబర్‌లోని స్థలంలో విగ్రహ ఏర్పాటుకు నాగుస్వామి గ్రామ పెద్దలతో కలిసి భూమి పూజ చేసి, బోర్ వేసినట్లు తెలిపారు. ఇక్కడ ఎస్ఐ ఎండీ యాసీర్ అర్ఫాత్ ఉన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640468899 / 9640258899.
NT-319447-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677

విద్యార్థులను పరీక్షలకు సన్నద్ధం చేయాలి

- డీఈవో రవీందర్‌రెడ్డి
- పరీక్షా కేంద్రాల పరిశీలన

నర్సాపూర్(జీ): విద్యార్థులతో మాట్లాడుతున్న డీఈవో రవీందర్ రెడ్డి

నర్సాపూర్ (జీ) ఫిబ్రవరి 27: పదో తరగతి విద్యార్థులను పరీక్షలకు సన్నద్ధం చేయాలని డీఈవో రవీందర్‌రెడ్డి ఉపాధ్యాయులకు సూచించారు. మంగళవారం చాక్‌పల్లి, మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలను ఆయన ఆకస్మికంగా సందర్శించారు. పదో తరగతి పరీక్షల సెంటర్‌లో సౌకర్యాలను పరిశీలించారు. అనంతరం మధ్యాహ్న భోజన వసతుల గురించి వంట చేసే కార్మికులు, విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఇక్కడ పరీక్షల సహాయ కమిషనర్ పద్మ, మండల విద్యాధికారి కస్తూరి శంకర్, నర్సాపూర్ హెచ్ఎం కిషన్‌రావు, చాక్‌పల్లి హెచ్ఎం అబ్దుల్ ఖాదర్, సామాజిక కార్యకర్త సయ్యద్ కలీం, నరేశ్‌కుమార్ ఉన్నారు.

పరీక్షా కేంద్రాల్లో వసతులు కల్పించాలి

నిర్మల్ అర్బన్, ఫిబ్రవరి 27 : పది పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులకు అన్ని వసతులు కల్పించాలని డీఈవో డాక్టర్ రవీందర్ రెడ్డి ఆదేశించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని బాలికల ఆశ్రమ పాఠశాలలో ఏర్పాటు చేసిన పదో తరగతి పరీక్షా కేంద్రాన్ని పరీక్షల సహాయ కమిషనర్ పద్మతో కలిసి పరిశీలించారు. కేంద్రాల్లో తాగునీటి సౌకర్యం, సీసీ కెమరాలను ఏర్పాటు చేయాలని సూచించారు. ఇక్కడ ఉపాధ్యాయులు తదితరులున్నారు.

ఉత్తమ ఫలితాలు సాధించాలి

- సెక్టోరల్ అధికారి శ్రీదేవి
- కడెం, దస్తురాబాద్‌లలో కస్తూర్బా పాఠశాలల సందర్శన

దస్తురాబాద్ : విద్యార్థులకు సూచనలు చేస్తున్న సెక్టోరల్ అధికారి శ్రీదేవి

కడెం, ఫిబ్రవరి 27 : విద్యార్థులు కష్టపడి చదితి ఉత్తమ ఫలితాలు సాధించాలని సెక్టోరల్ అధికారి శ్రీదేవి సూచించారు. మండల కేంద్రంలోని కేజీబీవీని మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భగా పదో తరగతి విద్యార్థుల స్పెషల్ టెస్ట్‌లకు సంబంధించిన జవాబు పత్రాలను పరిశీలించి, సీఆర్‌టీలకు పలు సూచనలు చేశారు. పది, ఇంటర్ విద్యార్థులకు రాబోయే వార్షిక పరీక్షలపై అవగాహన కల్పించారు. ఇక్కడ ఎస్వో విమల, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మస్థైర్యంతో పరీక్షలు రాయాలి

దస్తురాబాద్, ఫిబ్రవరి 27 : ఇంటర్, పదో తరగతి విద్యార్థులు ఆత్మస్థైర్యంతో పరీక్షలు రాయాలని సెక్టోరల్ అధికారి శ్రీదేవి సూచించారు. మండల కేంద్రంలోని కేజీబీవీని ఆమె మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఇంటర్, పదో తరగతి విద్యార్థులకు పరీక్షలపై అవగాహన కల్పించారు. సబ్జెక్టుల్లో సందేహాలను సంబంధిత ఉపాధ్యాయులను అడిగి నివృత్తి చేసుకోవాలని సూచించారు. ఇక్కడ ఎస్వో తిరుమల, ఉపాధ్యాయులు ఉన్నారు.

బీడీ కార్మికుల ఉపాధి కోసం ఉద్యమించాలి

బైంసా: మాట్లాడుతున్న ఐఎఫ్‌టీయూ జాతీయ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్

బైంసా, ఫిబ్రవరి 27 : బీడీ కార్మికుల ఉపాధి, భద్రత కోసం ఉద్యమించాలని ఐఎఫ్‌టీయూ జాతీయ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. మంగళవారం తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ స్వర్ణోత్సవ ముగింపు సభ పట్టణంలోని కేఎస్ గార్డెన్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వం బీడీ పరిశ్రమ దెబ్బతినడానికి అనేక కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. దేశంలో కార్మిక వ్యతిరేక నాలుగు చట్టాలను తెచ్చి కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను హరిస్తుందని మండిపడ్డారు. దేశంలో 40 కోట్ల మంది కార్మికులకు పీఎఫ్, ఈఎస్ఐ చట్టాలు అమలు కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. బీడీ కార్మికులకు రూ. 4 వేల జీవన భృతిని వెంటనే అమలు చేయాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు భీమన్న, సూర్యశివాజీ, హరిత, అరుణ, సుప్రియ, గంగాధర్, నారాయణ, మల్లన్న, జ్యోతి, సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి రాజు ఉన్నారు.

బీడీ పరిశ్రమను ఆదుకోవాలి

నిర్మల్ టౌన్, ఫిబ్రవరి 27: బీడీ పరిశ్రమను కేంద్ర ప్రభుత్వమే ఆదుకోవాలని ఐఎఫ్‌టీయూ రాష్ట్ర కార్యదర్శి రాజన్న డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా కేంద్రంలో బీడీ కార్మికుల సదస్సు నిర్వహించి మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల వల్ల బీడీ పరిశ్రమ రోజురోజుకూ సంక్షోభంలో పడుతుందన్నారు. బీడీ పరిశ్రమపై కేంద్రం విధించిన ఆంక్షలను ఎత్తివేసి న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు రాం లక్ష్మణ్, గంగమణి, సరస్వతి, లక్ష్మి, హేమంత్, రతన్, తదితరులున్నారు.

నేడు ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక

ఖానాపూర్, ఫిబ్రవరి 27: ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక బుధవారం నిర్వహించనున్నారు. ఖానాపూర్ మున్సిపాలిటిలో 12 మంది కౌన్సిలర్లు ఉండగా 9 మంది కౌన్సిలర్లు చైర్మన్ అంకం రాజేందర్‌పై అవిశ్వాసం ప్రకటించారు. ఈ నెల 5 జరిగిన అవిశ్వాస సమావేశంలో పార్టీలకతీతంగా కౌన్సిలర్లు అవిశ్వాసానికి అనుకూలంగా మద్దతివ్వడంతో చైర్మన్, వైస్ చైర్మన్లు పదవులను కోల్పోయారు. కలెక్టర్ అదేశాల మేరకు జడ్పీ సీఈవో గోవింద్ అధ్యక్షతన ఉదయం 11 గంటలకు మున్సిపల్ కార్యాలయ ఆవరణంలో చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక జరుగనుంది.

సోన్ మండల ఉపాధ్యక్షుడి..

సోన్, ఫిబ్రవరి 27: ప్రభుత్వ ఆదేశాల మేరకు సోన్ మండల ఉపాధ్యక్షుడి ఎన్నిక బుధవారం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో సురేశ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కడ్తాల్ ఎంపీటీసీ కొత్త గొల్ల నరేశ్ అనారోగ్యంతో మృతి చెందడంతో ఈ ఎన్నికను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మండలంలోని ఎంపీటీసీలు ఉదయం 11 గంటలకు ఎంపీడీవో కార్యాలయానికి చేరుకోవాలని కోరారు.

సారంగాపూర్ ఎంపీపీ ..

సారంగాపూర్, ఫిబ్రవరి 27: ప్రభ్వు ఆదేశాల మేరకు సారంగాపూర్ ఎంపీపీ ఎన్నిక బుధవారం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో లక్ష్మీకాంత్‌రావు తెలిపారు. ఎంపీపీ అట్ల మహిపాల్‌రెడ్డి రాజీనామా చేయడంతో ఖాళీ ఏర్పడిందన్నారు. మండలంలో 14 ఎంపీటీసీ స్థానాలు ఉండగా ధని బీఆర్ఎస్ ఎంపీటీసీ తన పదవికి రాజీనామా చేశారు. 13 మంది ఎంపీటీసీలతో ఎన్నిక జరుగనుంది. ఇందులో కొట్ల(బీ), చించోలి(బీ), ఆలూర్, జామ్, హన్మాన్‌తాండ, మల్లక్‌చించోలి, బీరవెల్లి, అడెల్లి ఎంపీటీసీ స్థానాలు బీఆర్ఎస్ చేతిలో ఉన్నాయి. పొట్యా, సారంగాపూర్, తాండ్ర(జీ), బోరిగాం, స్వర్ణ ఎంపీటీసీ స్థానాలు కాంగ్రెస్ చేతిలో ఉన్నాయి. ఇందులో బీఆర్ఎస్ ఎంపీటీసీలు నలుగురు, కాంగ్రెస్ ఎంపీటీసీలు నలుగురు మొత్తం ఎనిమిది మంది ఎంపీటీసీలు ఒకే క్యాంపులో ఉన్నారు. మల్లక్‌చించోలికి చెందిన బీఆర్ఎస్ ఎంపీటీసీ ఎగ్గం సరితకే ఎంపీపీ పీఠం వరించే అవకాశాలు మెండుగా ఉన్నాయని పేర్కొంటున్నారు.

పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు

ఖానాపూర్, ఫిబ్రవరి 27: పార్టీకి వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే చర్యలు తప్పవని బీఆర్ఎస్ ఖానాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి భూక్యా జాన్సన్‌నాయక్ హెచ్చరించారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. బీఆర్ఎస్‌కు చెందిన ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్ అంకం రాజేందర్‌పై కాంగ్రెస్ కౌన్సిలర్లతో పాటు బీఆర్ఎస్, బీజేపీ చెందిన 9 మంది కౌన్సిలర్లు 6 నెలల క్రితం అవిశ్వాసం పెట్టారన్నారు. కలెక్టర్ అదేశాల మేరకు రెండు సార్లు అవిశ్వాస తీర్మానం వాయిదా పడగా ముడో సారి ఈ నెల 5న అవిశ్వాసం నెగ్గిందని చెప్పారు. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ కౌన్సిలర్లకు పార్టీ విప్‌ను జారీ చేసిందని తెలిపారు.

మున్సిపల్ చైర్మన్‌కు ఆహ్వానం

నిర్మల్ అర్బన్, ఫిబ్రవరి 27 : నిర్మల్ పట్టణంలోని చింతకుంట వాడ కాలభైరవ ఆలయంలో నిర్వహించే శివరాత్రి వేడుకలకు రావాలని కోరుతూ మంగళవారం మున్సిపల్ చైర్మన్ ఈశ్వర్‌కు ఆలయ కమిటీ సభ్యులు ఆహ్వాన పత్రాన్ని అందించారు. భక్తులకు ఇబ్బందులు కలుగకుండా ఉండేందుకు మున్సిపల్ పరంగా విద్యుత్, తదితర ఏర్పాట్లు చేయాలని కోరారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు గండ్రత్ రమణ, అడప విజయలక్ష్మీపోశెట్టి ఉన్నారు.

ముగిసిన టెక్నికల్ పరీక్షలు

నిర్మల్ చైన్‌గేట్, ఫిబ్రవరి 27: ఈ నెల 24 నుంచి 27 వరకు జరిగిన టైలరింగ్, డ్రాయింగ్ లోయర్, హయ్యర్ టెక్నికల్ సర్టిఫికెట్ కోర్స్ పరీక్షలు మంగళవారంతో ముగిసినట్లు జిల్లా విద్యాధికారి రవీందర్‌రెడ్డి, పరీక్షల సహాయ కమిషనర్ పద్మ పేర్కొన్నారు. డ్రాయింగ్ లోయర్, హయ్యర్ పరీక్షలు ఈ నెల 24 నుంచి 27 వరకు జరిగినట్లు తెలిపారు. టైలరింగ్, ఎంబ్రాయిడరీ లోయర్ పరీక్షలు ఈ నెల 25న, టైలరింగ్, ఎంబ్రాయిడరీ హయ్యర్ పరీక్షలు ఈ నెల 26 నుంచి 27 వరకు నిర్దేశించిన కేంద్రాల్లో ఎటువంటి ఇబ్బందులు లేకుండా జరిగినట్లు వెల్లడించారు.

ఘనంగా విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు

కుంటాల, ఫిబ్రవరి, 27 : పెంచికల్‌పాడ్‌లో శివ పంచాయతన మహాదేవుని విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవాలు అంగరంగవైభవంగా కొనసాగుతున్నాయి. మంగళవారం వేద పండితుడు సంజయ్ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు.

నేడు పోచమ్మ ఆలయ వార్షికోత్సవం

దిలావర్‌పూర్ ఫిబ్రవరి 27: న్యూలోలంలో దేవాదాయ శాఖ నిధులతో నిర్మించిన పోచమ్మ ఆలయ నాలుగో వార్షికోత్సవం నేటి నుంచి రెండు రోజుల పాటు నిర్వహిస్తున్నట్లు గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం గౌరి, గణపతి కలశపూజ , హోమం, భక్తులకు అన్నదానం చేయనున్నట్లు వెల్లడించారు.

యథేచ్ఛగా పాలిథిన్ కవర్ల వినియోగం

బైంసా, ఫిబ్రవరి, 27 : 120 మైక్రాన్ల లోపు మందం కలిగిన పాలిథిన్ కవర్లు, సింగిల్ యూజ్‌డ్ ప్లాస్టిక్ కవర్లను ప్రభుత్వం గతంలోనే నిషేధించింది. నిబంధనల ప్రకారం ఒకసారి వాడినవి అమ్మకూడదు, కొనకూడదు. ఈ విషయంపై మున్సిపల్ అధికారులు పట్టణంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నా ప్రజల నుంచి స్పందన రావడంలేదు. పాలిథిన్ కవర్లతో పాటు ప్లాస్టిక్ గ్లాసులు, కప్పులు, ఇస్తారి ఆకులు బహిరంగ మార్కెట్‌లో అమ్ముతున్నారు. తోపుడు బండ్లపై విక్రయించే పండ్లు, పూలు మొదలుకొని వివిధ దుకాణాల్లో ఆయా వస్తువుల కొనుగోళ్లలో పాలిథిన్ కవర్లను వినియోగిస్తున్నారు. వీటిని ఎక్కడపడితే అక్కడ పారేయడంతో పర్యావరణానికి ముప్పు వాటిల్లుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. పట్టణంలో మున్సిపల్ అధికారులు దాడులు చేసి విక్రయదారులకు జరిమానా విధిస్తున్నా పరిస్థితుల్లో ఎలాంటి మార్పు రావడం లేదు. ఈ సంవత్సరం రూ. 30 వేల వరకు జరిమానా వసూలు చేశారు. కూరగాయలు, కిరాణా దుకాణాలకు వెళ్లేటప్పుడు చేతి సంచులు, క్లాత్ బ్యాగులు తెచ్చుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

బ్యాంకు రుణాలను సద్వినియోగం చేసుకోవాలి


జెడ రమేశ్‌కు రూ.20 లక్షల బీమా చెక్కును అందజేస్తున్న రీజినల్ మేనేజర్ రామారావు

లక్ష్మణచాంద, ఫిబ్రవరి 27: బ్యాంకు రుణాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ గ్రామీణ బ్యాంకు రీజినల్ మేనేజర్ రామారావు సూచించారు. మంగళవారం వడ్యాల్ తెలంగాణ గ్రామీణబ్యాంకు ఆవరణలో ఏర్పాటు చేసిన మహిళా సంఘాల రుణవితరణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. మండలంలోని రాచాపూర్(చంద్రపూర్) గ్రామానికి చెందిన జడ రమేశ్ కుటుంబానికి గ్రామీణబ్యాంకు ద్వారా రూ. 20 లక్షల బీమా చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... బ్యాంకుల ద్వారా అందిస్తున్న రుణంతో ఆదాయాన్ని పెంచుకోవడానికి కృషిచేయాలని సూచించారు. బ్యాంకులు అందిస్తున్న భద్రతా స్కీములు ఎంతో ఉపయోగపడుతాయన్నారు. సంవత్సరానికి రూ.1456 చెల్లించడం ద్వారా ఎస్‌బీఐ జనరల్ ఇన్సూరెన్స్ పొందవచ్చని తెలిపారు. కార్యక్రమంలో తెలంగాణ గ్రామీణబ్యాంకు వడ్యాల్ శాఖ మేనేజర్ రాజశేఖర్ రెడ్డి, ఫీల్డ్ ఆఫీసర్ అభిలాష్, బ్యాంకు సిబ్బంది శశికుమార్, ఆనంద్, ముత్యం, ఏపీఎం వాణిశ్రీ తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన యువజన వారోత్సవాలు

విద్యార్థులకు మెమెంటోలు అందజేస్తున్న మున్సిపల్ చైర్మన్ ఈశ్వర్

నిర్మల్ టౌన్, ఫిబ్రవరి 27: ఏబీవీపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న యువజన వారోత్సవాలు మంగళవారం ముగిశాయి. పట్టణంలోని క్షత్రియ కళాశాలలో నిర్వహించిన ముగింపు కార్యక్రమానికి నిర్మల్ మున్సిపల్ చైర్మన్ గండ్రత్ ఈశ్వర్ హాజరయ్యారు. యువజనోత్సవాల సందర్భంగా నిర్వహించిన ఆటల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ శశి, నాయకులు శశాంక్, వంశీ, దినేశ్, సాయిచరణ్ ఉన్నారు.

మొక్కలకు క్రమం తప్పకుండా నీరు పట్టాలి

మామడ: నర్సరీని పరిశీలిస్తున్న ఎంపీడీవో సుశీల్‌రెడ్డి

మామడ, ఫిబ్రవరి 27: నర్సరీల్లో పెంచుతున్న మొక్కలు ఎండకుండా క్రమం తప్పకుండా నీరు పట్టాలని ఎంపీడీవో సుశీల్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని కప్పన్‌పెల్లి నర్సరీ,పల్లె ప్రకృతి వనాన్ని పరిశీలించి మాట్లాడారు. తాగునీరు, పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టిసారించాలని ఆదేశించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీలత, ఫీల్డ్ అసిస్టెంట్ సుధాకర్ ఉన్నారు.

ప్రతి మొక్కనూ సంరక్షించాలి

దస్తురాబాద్, ఫిబ్రవరి27 : నర్సరీలలోని ప్రతి మొక్కనూ సంరక్షించాలని ఎంపీడీవో రమేశ్ ఆదేశించారు.చ దేవునిగూడెం గ్రామ పంచాయతీలో మంగళవారం ఆయన పర్యటించి రికార్డులు, నర్సరీని పరిశీలించారు. జర్మినేషన్ రాని వాటి బ్యాగ్స్‌లో మళ్లీ సీడ్స్‌ను పెట్టాలని సూచించారు. రికార్డులను సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు.ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, ఫీల్డ్ అసిస్టెంట్ గంగారాజం ఉన్నారు.

వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి

ముధోల్, ఫిబ్రవరి 27 : విద్యార్థులు కష్టపడి చదివి వందశాతం ఉత్తీర్ణత సాధించాలని ఎంఈవో మైసాజీ సూచించారు. ముధోల్‌లోని రబీంద్ర పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు పరీక్షలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సాయినాథ్, డైరెక్టర్ రాజేందర్ ఉన్నారు.

బీమాబాయిని ఆదర్శంగా తీసుకోవాలి

బైంసా, ఫిబ్రవరి 27 : బీమాబాయిని ఆదర్శంగా తీసుకోవాలని ది బుద్ధిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు ప్రసన్నజిత్ హెమ్లె సూచించారు. మంగళవారం పట్టణంలోని ఏపీనగర్, రాహుల్‌నగర్ బుద్ధవిహార్‌లో బీమాబాయి అంబేద్కర్ వర్ధంతి నిర్వహించి మాట్లాడారు. కార్యక్రమంలో దమ్మానంద్, రాందాస్, అనిత, గణేశ్, రమాబాయి, సంగీత తదితరులు ఉన్నారు.

మానసిక ఒత్తిడిని జయించాలి

బాసర, ఫిబ్రవరి 27 : బాసర ఆర్జీయూకేటీలో మంగళవారం విద్యార్థులకు మానసిక ఒత్తిడిని జయించడం ఎలా అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ట్రిపుల్ఐటీ డైరెక్టర్ సతీశ్‌కుమార్ ప్రారంభించారు. ముఖ్యఅతిథిగా హాజరైన న్యూరో సైకియాట్రిస్ట్ డాక్టర్ అల్లాడి సురేశ్‌కుమార్ మాట్లాడారు. ప్రతి విషయంలో డిప్రెషన్‌లోకి వెళ్లవద్దని సూచించారు. ఏ అంశాలు విజయతీరాల వైపు నడిపిస్తాయో వాటికే ప్రాధాన్యతనివ్వాలన్నారు. కార్యక్రమంలో అకాడమిక్ డీన్ పావని, అసోసియేట్ ఇన్ అకడమిక్స్,ప్లానింగ్ చంద్రశేఖర్ తదితరులున్నారు.

బదిలీపై వెళ్తున్న అధికారులకు సన్మానం

బైంసా, ఫిబ్రవరి 27 : పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో డీఈ, ఏఈలుగా విధులు నిర్వర్తించిన నాగేశ్వర్‌రావు, యాకూబ్‌అలీ మెట్‌పల్లి, నిజామాబాద్‌కు బదిలీ అయ్యారు. మంగళవారం బదిలీపై వెళ్తున్న వారిని వైస్ చైర్మన్ జాబీర్ అహ్మద్, కమిషనర్ వెంకటేశ్వర్లు, సిబ్బంది శాలువాలతో సత్కరించారు.

పన్నులు సకాలంలో చెల్లించాలి

ఖానాపూర్, ఫిబ్రవరి 27: మున్సిపల్‌కు సంబంధించిన పన్నులు సకాలంలో చెల్లించాలని కమిషనర్ మనోహర్ సూచించారు. మంగళవారం పట్టణంలో 12 వార్డుల్లో మున్సిపల్ సిబ్బంది ఇంటి, వ్యాపార పన్నులు వసూలు చేశారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో రూ.66.46 లక్షల వసూళ్లకు రూ.59.61 లక్షలు వసూలు చేసినట్లు కమిషనర్ తెలిపారు. మార్చి 31లోపు బకాయిలు చెల్లించాలని సూచించారు. పన్నులు చెల్లించని వ్యవసాయ మార్కెట్ యార్డు, రెవెన్యూ, ఆటవీశాఖ, విద్యుత్‌శాఖ , మండల ప్రజా పరిషత్‌తో పాటు పలు శాఖల కార్యాలయాలకు నోటీసులు జారీ చేసినట్లు పేర్కొన్నారు.

పుంజాల శివశంకర్ వర్ధంతి

ముధోల్, ఫిబ్రవరి, 27 : ముధోల్‌లోని నయాబాది చౌరస్తాలో న్యాయ శిఖరం, బీసీ రిజర్వేషన్ ప్రదాత పుంజాల శివశంకర్ 7వ వర్ధంతిని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ముధోల్ మాజీ సర్పంచ్ రాజేందర్, మున్నురుకాపు సంఘం అధ్యక్షుడు రోల్ల రమేశ్ ఉన్నారు.

పాఠశాల అభివృద్ధికి కృషి

దస్తురాబాద్,ఫిబ్రవరి 27 : దేవునిగూడెం ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తానని ఎంపీపీ సింగరి కిషన్ పేర్కొన్నారు. దేవునిగూడెం పాఠశాలను మంగళవారం ఆయన సందర్శించారు. పాఠశాల పై భాగం నుంచి పెచ్చులు ఊడి పడుతున్నట్లు హెచ్ఎం ఎంపీపీ దృష్టికి తీసుకురాగా ఆయన మరమ్మతులు చేయిస్తామని తెలిపారు. ఎంపీడీవో రమేశ్, మాజీ సర్పంచ్ అంజన్న ఉన్నారు.

ఇన్‌స్పైర్‌లో రాష్ట్రస్థాయికి పాక్‌పట్ల విద్యార్థి

సోన్, ఫిబ్రవరి 27: పాక్‌పట్ల ప్రభుత్వ పాఠశాలకు చెందిన పదో తరగతి విద్యార్థి శేక్‌అవేజ్ రాష్ట్రస్థాయి ఇన్‌స్పైర్ పోటీలకు ఎంపికైనట్లు హెచ్ఎం వెంకన్న తెలిపారు. జిల్లా స్థాయిలో అగ్ని ప్రమాదాల నివారణపై ప్రదర్శన ఏర్పాటు చేసి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యాడని వివరించారు. సైన్స్ ఉపాధ్యాయుడు శ్రీధర్ ప్రోత్సాహం అందించారని తెలిపారు.

కడెంకు బస్సు సౌకర్యం కల్పించాలి

జగిత్యాల డిపో మేనేజర్‌కు వినతపత్రం ఇస్తున్న నాయకులు

కడెం, ఫిబ్రవరి 27: జగిత్యాల నుంచి వయా రాయికల్, బోర్నపల్లి, చిన్నబెల్లాల్ మీదుగా కడెంకు బస్సు సౌకర్యం కల్పించాలని కోరుతూ మంగళవారం చిన్నబెల్లాల్ గ్రామానికి చెందిన నాయకులు జగిత్యాల డిపో మేనేజర్ సునీతను కలిసి విన్నవించారు. ఇక్కడ రాష్ట్ర బీసీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సౌదాని వెంకటరమణయాదవ్, నాయకులు మల్యాల గంగన్న, భూక్యా యమున, వేల్పుల మహేశ్, సంగ వెంకటేశ్, చెన్ను గంగవ్వ, రెంటం సుగుణ, సాకు లింగవ్వ తదితరులున్నారు.

అక్షరలో సైన్స